సాక్షి కాకినాడ

గురువారం | 12 | మార్చి | 2026



డెల్టాలకు నీరు విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం తూర్పు డెల్టాకు 3,500, మధ్య డెల్టాకు 2,100, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల నీరు వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.50 అడుగులు ఉంది.

రూ.14 లక్షల ఆదాయం

ఆత్రేయపురం: ర్యాలిలోని జగన్మోహిని కేశవ స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. మొత్తం రూ.13,98,512 వచ్చిందని ఈవో రమణమూర్తి తెలిపారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ గురువారం (సాయంత్రం)	సహర్ శుక్రవారం (ఉదయం)
రాజమండ్రి	6.21	4.53
కాకినాడ	6.21	4.53
అమలాపురం	6.21	4.53
పోలవరం	6.22	4.57

న్యూస్‌రీల్

భయపెడుతున్న బెబ్బులి

ప్రత్తిపాడు రూరల్: పులికి చెలగాటం మనిషికి, పశువులకు ప్రాణ సంకటంలా తయారైంది ప్రస్తుత పరిస్థితి. పది రోజులుగా పోలవరం, కాకినాడ జిల్లాల మధ్య ఏలేరు నదీ పరివాహక ప్రాంతం, వెనుక జలాలు, అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్ద పులి బుధవారం ప్రత్తిపాడు మండలం ధారపల్లి సమీపంలోని ఖర్జూరపాలెం, వేపకొండ వద్ద సంచరించినట్టు అధికారులు ధ్రువీకరించారు. దాన్ని గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు డ్రోన్ కెమెరాలు ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. దిగువ ప్రాంతాల్లో పశువులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు పాడి రైతులకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేశారు. రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో పరిసర ప్రాంతాల్లోని పెద్దిపాలెం, కిత్తమూరిపేట, కె.మిర్తివాడ, ఇ.గోకవరం, కొండపల్లి, బురదకోట, బాపన్నదొర, ఉలిగోగుల, మెట్టుచింత, ధారపల్లి తదితర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధారపల్లి జలపాతానికి పర్యటకులు రాకుండా ఆ మార్గాన్ని మూసివేశారు. పులి సంచరించిన స్థలాన్ని పెద్దాపురం ఆర్డీవో శ్రీధర్, ఏలేశ్వరం ఫారెస్టు రేంజ్ అధికారి దుర్గా రాంప్రసాద్, డీఆర్వో జాన్సన్, సీఐ బి.సూర్య అప్పారావు, తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎస్సై లక్ష్మీకాంతం, ఫారెస్టు బీట్ అధికారులు అప్పలకొండ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో స్టాంపులు

కాకినాడ లీగల్: కోర్టుల్లో ఏ పత్రాలు దాఖలు చేయాలన్నా, పత్రాలు పొందాలన్నా కోర్టు ఫీజు స్టాంపులు కావాలి. అవి కక్షిదారులకు, న్యాయవాదులకు అత్యవరం. కాకినాడ సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కోర్టు ఫీజు స్టాంపులు లేకపోవడంతో మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా 1, 2, 5, 10 రూపాయల కోర్టు ఫీజు స్టాంపులు లభించడం లేదు. దీనిపై వేధిస్తున్న స్టాంపుల కొరత శీర్షికన ఈనెల 7వ తేదీన సాక్షిలో ప్రచురితమైన కథనానికి జిల్లా రిజిస్ట్రార్ కె.ప్రసాదరావు స్పందించారు. దీంతో కాకినాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 1,2,5,10 స్టాంపుల అందుబాటులోకి వచ్చాయి.

ఈ - ఫైళ్ల పరిష్కారంలో ఎస్పీకి నాల్గవ స్థానం

బిందుమాధవ్

కాకినాడ క్రైం: అమరావతిలో బుధవారం జరిగిన బ్యూరోకాట్‌ల రాష్ట్ర స్థాయి సదస్సులో ఎస్పీ గరికపాటి బిందుమాధవ్‌కి ప్రత్యేక గౌరవం లభించింది. ఈ - ఫైళ్ల పరిష్కారంలో ఆయనకు రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానం దక్కింది. 1,124 ఫైళ్లను సకాలంలో పరిష్కరించిన ఆయనను ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఉన్నతాధికారులు అభినందించారు.

భేటీ భేష్... పార్టీకి జోష్

కాకినాడ వేదికగా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశం



సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబు, మాజీ మంత్రులు దాడిశెట్టి రాజా, కురసాల కన్నబాబు, మేరుగ నాగార్జున, ఆదిమూలం సురేష్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

- శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన నేతల ప్రసంగాలు
- కదలి వచ్చిన దళిత లోకం
- అక్రమాలు, దౌర్జన్యాలపై పోరుబాటే..
- 2029లో జగన్‌ను సీఎం చేయడమే అజెండా

సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాకినాడ వేదికగా బుధవారం జరిగిన వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం సూపర్ సక్సెస్ అవ్వడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. చంద్రబాబు ప్రభుత్వం నుంచి, పాలకుల నుంచి అనేక అక్రమ పోలీసు కేసులు, వేధింపులు ఎదుర్కొంటున్నా లెక్క చేయకుండా రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ అగ్ర నేతలు మొదలుకుని ద్వితీయ శ్రేణి నేతలు, పార్టీ శ్రేణులు ఉత్తుంగ తరంగాలై కాకినాడ తరలివచ్చారు. సమావేశానికి హాజరయ్యే వారి కోసం కాకినాడ సినిమా రోడ్డులోని సూర్యకళా మందిర్‌లో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఉదయం ఎనిమిది గంటలకే పార్టీ నేతలు క్యూ కట్టారు. కార్యవర్గ సమావేశం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన అరగంటలోనే సమావేశ మందిరం సూర్యకళామందిర్ పార్టీ నేతలు, శ్రేణులతో నిండిపోయింది. కూర్చునేందుకు వీలులేక వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పార్టీ దళిత నేతలు హాలు బయటే ఉండిపోయారు. సమావేశం ప్రారంభమైన ఉదయం 9 గంటల నుంచి రాత్రి ఏడు గంటలకు ముగిసే వరకు పార్టీ శ్రేణులు శ్రద్ధగా ముఖ్య నేతల ప్రసంగాలను ఆలకించారు.

అధికార పార్టీ దౌర్జన్యాలను తూర్పార బట్టిన నేతలు

కాకినాడ వేదికగా జరిగిన సమావేశంలో వైఎస్సార్ సీపీకి వెన్నుదన్నుగా నిలుస్తోన్న దళితులపై చంద్రబాబు ప్రభుత్వంలో సాగిస్తున్న వేధింపులు, కక్ష సాధింపు చర్యలు, అక్రమ పోలీసు కేసులు, హత్యలు, అత్యాచారాలపై నేతలు ఉదాహరణలతో సహా కడిగి పారేశారు. మాల, మాదిగలను విడదీసి రాజ్యాధికారానికి దూరం చేసిన చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని జూపూడి, సుధాకర్‌బాబు వంటి నేతలు పిలుపు ఇచ్చినప్పుడు పార్టీ ఎస్సీ సెల్ నేతల నుంచి మంచి స్పందన లభించింది. రాజధాని అమరావతిలో భూములు లాగేసుకుని దళితులను వెళ్లగొట్టే కుట్రల దగ్గర నుంచి వైఎస్సార్ సీపీకి వెన్నుదన్నుగా నిలుస్తోన్న దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతోన్న అధికార పార్టీ నేతల తీరును నేతలు తూర్పార బట్టారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు గ్రామ, గ్రామాన దళిత వర్గాలకు అవగాహన కల్పించాల్సి అవసరాన్ని పార్టీ నేతలు నూరిపోశారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా దళితులకు కల్పించిన ప్రయోజనాలు గణాంకాలతో సహా వివరించిన నేతలు ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పిన సందర్భంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేతలు జై జగన్, 2029లో జగనే సీఎం అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఇందుకోసం అధికార పార్టీ నుంచి ఎదురయ్యే ఎన్ని కేసులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, మీ వెంట ఉంటామంటూ నేతలు కొండంత ధైర్యాన్నిచ్చారు.

అంబేడ్కర్ విగ్రహానికి అవమానాలపై ఆగ్రహం

దళితుల జోలికొస్తే ఏం జరుగుతుందో సర్కార్‌కు తెలిసొచ్చేలా చేస్తామంటూ కార్యవర్గ సమావేశం డిక్లరేషన్‌లో చంద్రబాబుకు అల్టిమేటమ్ ఇచ్చారు. అమరావతి రాజధానిని కుల రాజధానిగా చేసిన వైనాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అవగాహన కల్పించే విషయంలో పార్టీ శ్రేణులంతా చొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా నేతలు తమ ప్రసంగాల్లో సూటిగా తెలియచేశారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో విజయవాడ స్వరాజ్ మైదానంలో జగన్ ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి కూటమి ప్రభుత్వంలో జరుగుతోన్న అవమానాలపై పార్టీ నేతలు ఒకే గొంతుకై నిరసించారు. సంపన్నులకు కాకుండా సామాన్యులైన దళితులకు జగన్‌మోహన్ రెడ్డి కల్పించిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని జూపూడి, మేరుగు నాగార్జున్, తాటిపర్తి చంద్రశేఖర్, మొండితోక అరుణ్‌కుమార్ వంటి నాయకులు వివరించే సందర్భంలో సూర్యకళామందిర్‌లో పార్టీ శ్రేణులు జై జగన్ నినాదాలు మిన్నంటాయి.

సరికొత్త ఉత్తేజం

దశాబ్దన్నర కాలం క్రితం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని జగ్గంపేటలో పార్టీ అధ్యక్షుడిగా జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ప్రకటించారు. ఈ అపూర్వమైన ఘట్టం ఆవిష్కృతమై 15 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో ఒక రోజు ముందు కాకినాడలో పార్టీ ఎస్సీ సెల్ సమావేశం జరగడం పార్టీ భవిష్యత్‌కు శుభసంకేతమంటూ నేతలు చర్చించుకోవడం కనిపించింది. నాడు పార్టీ జెండా, అజెండా ఇదే జిల్లా నుంచి ఆవిష్కృతం కావడాన్ని పార్టీ నేతలు ప్రస్తావించి పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్తేజాన్ని నింపారు.

'జగనన్నకు తోడుగా–రాజన్న రాజ్యం మళ్లీ సాధిద్దాం', 'జగనన్న దళిత ఫోర్స్–దళిత జాతి మేలుకో' అంటూ రూపొందించిన గీతం ఆహూతులైన పార్టీ శ్రేణులను అలరించింది.

సంక్షేమాన్ని విస్మరించిన 'బాబు'

రాష్ట్రంలో అధికారం పోతే ప్రతిపక్షం మూడు సంవత్సరాల వరకూ రోడ్డుపైకి వచ్చే పరిస్థితి ఉండేది కాదు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే రోడ్డుమీదకు వచ్చి ప్రజలు తరపున పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఎస్సీలు వైఎస్సార్ సీపీకి వెన్నెముఖ లాంటివారు. వైఎస్సార్ సీపీకి గత ఎన్నికల్లో అధిక శాతం ఓటుబ్యాంకు ఎస్సీల ద్వారానే వచ్చింది. 31 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కింది. కాగా రూ.99లకు విశాఖ నడిబొడ్డున కార్పొరేట్‌లకు ఎకరాలు కట్టబెట్టిన ఘనత చంద్రబాబుకు దక్కింది. తమకు ఇవ్వాల్సిన పారిశ్రామిక ప్రోత్సహకాల కోసం ధర్నా చేస్తే ఎస్సీ, ఎస్టీలను ఆరెస్ట్ చేయించిన ఘనత చంద్రబాబుది. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఈ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులు భయపడేది లేదు.

– కురసాల కన్నబాబు,
మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్

దళితులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయి

ఎస్సీలు వైఎస్సార్‌సీపీకి వెన్నుదన్నుగా నిలిచారు. ఈ సమావేశంలో బడుగు, బలహీన వర్గాలు కోసం ఎన్నో తీర్మానాలు చేయడం శుభపరిణామం. వైఎస్సార్‌సీపీ హయాంలో బడుగు, బలహీన వర్గాల స్థితిగతులు మారాయి. బాబు పాలనలో ప్రస్తుత పరిస్థితులు మారిపోయాయి. దళితులపై దౌర్జన్యాలు పెరిగాపోయాయి. ప్రజలు ఈ విషయం నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి , ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటించి దళితుల స్థితిగతులు మార్చారు. అందుకే ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లీషుమీడియం ప్రవేశపెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే వీటిని మూసివేసి దళిత విద్యార్థులకు అన్యాయం చేసింది.

– దాడిశెట్టి రాజా, మాజీ మంత్రి,
వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ

కాకినాడ జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబు

క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌బాబు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ)/కాకినాడ రూరల్: పార్టీ జిల్లా ఎస్సీ సెల్‌ను గ్రామగ్రామాన బలోపేతం చేయడం ద్వారా రానున్న రోజుల్లో పార్టీకి మంచి భవిష్యత్ ఉంటుందని పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు పిలుపునిచ్చారు. కాకినాడ సూర్యకళామందిర్‌లో బుధవారం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల కుమార్‌రాజా అధ్యక్షనత జరిగిన పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సమావేశంలో సుధాకర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమావేశం విజయవంతానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిలను వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌బాబు, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల కుమార్‌రాజా సత్కరించారు. మాజీ ఎంపీ చింతా అనురాధ, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్, పార్టీ గోదావరి జిల్లాల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ, కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, పార్టీ నేతలు పెదపాటి అమ్మాజీ, కాశి మునికుమారి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శులు పలివెల సుధాకర్, గుల్లా ఏడుకొండలు, క్రీస్టియన్ మైనార్టీ సెల్ నేత జానీ వెస్లీ పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారు

ఒక అబద్ధం అనేకసార్లు చెప్పి ప్రజలను మోసం చేశారు. ఈ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా నాయకులు పార్టీలు మారారు తప్ప ఒక్క కార్యకర్త కూడా పార్టీ మారలేదు. అరెస్టులు చేసినా, జైలుకు పంపినా చెక్కు చెదరని మనోధైర్యంతో నిలబడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని మట్టి కరిపించి వైఎస్సార్ సీపీ విజయానికి ఎస్సీలంతా కలిసికట్టుగా పనిచేస్తారు. అధికారంలో ఉండగా ఎస్సీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ఎస్సీల తలరాతలు మారతాయి. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సమావేశం దళిత శాసనసభ మాదిరిగా ఉంది.

– అంగులూరి లక్ష్మీకుమారి, మాజీ ఎమ్మెల్సీ

వైఎస్సార్ సీపీకి వెన్నుదన్నుగా దళితులు

దళితులు వైఎస్సార్ సీపీకి వెన్నెముకగా నిలిచారనే పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. దళితులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయి. దళిత ఉన్నతాధికారులకు వేధింపులు తప్పడం లేదు. అబద్ధాలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. దళిత క్రీస్టియన్లను అన్ని విధాలా మోసం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. దళితులంతా కలిసి కట్టుగా ఉంటే రాజ్యాధికారం సాధించవచ్చు.

– తలారి వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, గోపాలపురం

జగన్‌ను సీఎం చేసేందుకు దళితులు శ్రమించాలి

గ్రామ గ్రామాన పర్యటించి వైఎస్సార్ సీపీని బలోపేతం చేయడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు దళితులంతా శ్రమించాలి. మనందరి గోల్ జగన్‌ను సీఎంను చేయడమే. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్సీలంటే గౌరవంతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. అదే స్ఫూర్తితో జగన్‌మోహన్‌రెడ్డి అంతకు మించి చేసి మెడికల్ కాలేజీలు పెట్టారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోంది. జగన్ పార్టీ రహితంగా అనేక సంక్షేమ పథకాలు వర్తింపజేశారు. గ్రామాలలో వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో దళితులు ఉన్నత చదువులు, ఉద్యోగాలు సాధించారు.

– పాముల రాజేశ్వరి, మాజీ శాసన సభ్యురాలు

ఇంగ్లీష్ మీడియాన్ని దూరం చేశారు

తరతరాలుగా అణచివేతకు గురవుతున్న దళితులను అన్నివిధాలా ఆదుకున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ పెట్టి దళితులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత జగన్‌ది. అదే పేదలకు ఇంగ్లీష్ మీడియంను దూరం చేసింది చంద్రబాబు. వైఎస్సార్ సీపీ హయాంలో హోంమినిస్టర్ తానేటి వనిత చాలా హుందాగా వ్యవహరించేవారు. ప్రస్తుత హోంమినిస్టర్ అనిత తాను సొంతంగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులు చనిపోతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. కూటమి మంత్రులు మాటలు ఆకాశాన్నంటుతున్నాయి. దళితులను చంద్రబాబు ప్రభుత్వం అన్ని రకాలుగా అణగదొక్కుతోంది.

– జక్కంపూడి విజయలక్ష్మి, పీఏసీఎస్ సభ్యురాలు

INTEGRATED TRIBAL DEVELOPMENT AGENCY
RAMPACHODAVARAM, POLAVARAM DISTRICT - 533288.

SHORT TENDER NOTICE

Rc.No.A4/52/ITDA/2026, Dated 12.03.2026.

Sealed tenders are invited from the Authorized Firms for supplying of Reverse Osmosis (RO) Plants for distribution and installation in Tribal Welfare (TW) Institutions across various mandals within Rampachodavaram Agency Division. Sale of Tender Schedule from **12-03-2026 10.30 AM to 18-03-2026 12.30 PM** at ITDA Office Rampachodavaram. Tender forms can be obtained from the office of the Project Officer, ITDA, Rampachodavaram during working hours by paying tender schedule cost of **Rs.2000/-** through DD in favour of the Project Officer, ITDA, Rampachodavaram. Interested tenderers should submit their sealed tenders in ITDA Office, Rampachodavaram before the tender closing date **18-03-2026 1.00 PM.** Tender opening date **18-03-2026 3.00 PM.** All terms and conditions mentioned in Tender documents.

Sd/- **BACHU SMARAN RAJ,** IAS,
Project Officer, ITDA, Rampachodavaram.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకటరావు, డి.నెం.8-10-14, ఫ్లాట్ నెం.జిఎఫ్-1, సాయి భావన అపార్ట్‌మెంట్స్, కమలాదేవి వీధి, గాంధీ నగర్, కాకినాడ - 533004. **వేరొక చిరునామా:** డి.నెం.68-2-1, అశోక్ నగర్, కాకినాడ - 533004. **శ్రీ కొక్కిరిమెట్ల శ్రీను బాబు,** తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకటరావు, డి.నెం.8-10-14, ఫ్లాట్ నెం.జిఎఫ్-1, సాయి భావన అపార్ట్‌మెంట్స్, కమలాదేవి వీధి, గాంధీ నగర్, కాకినాడ - 533004. **వేరొక చిరునామా:** డి.నెం.68-2-1, అశోక్ నగర్, కాకినాడ - 533004. **శ్రీమతి కొక్కిరిమెట్ల నాగలక్ష్మి,** భర్త : శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, డి.నెం.8-10-14, ఫ్లాట్ నెం.జిఎఫ్-1, సాయి భావన అపార్ట్‌మెంట్స్, కమలాదేవి వీధి, గాంధీ నగర్, కాకినాడ - 533004. **వేరొక చిరునామా:** డి.నెం.68-2-1, అశోక్ నగర్, కాకినాడ - 533004. **డిమాండ్ నోటీసు తేది: 12-12-2023**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.12.12.2023 నాటికి **రూ.48,72,055/- + తేది.13.12.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-03-2026** నాటికి **రూ.62,61,712/- + తేది.07.03.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

తేది.03.07.2018న కాకినాడ, సర్వపరం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ నెం.2361/2018 ప్రకారం శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, తండ్రి : వెంకటరావు, శ్రీ కొక్కిరిమెట్ల శ్రీను బాబు, తండ్రి : శ్రీ కొక్కిరిమెట్ల వెంకటరావు & శ్రీమతి కొక్కిరిమెట్ల నాగలక్ష్మి, భర్త : శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు వారు తనఖా పెట్టిన స్థిరాస్తి: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, సర్వపరం సబ్ రిజిస్ట్రీ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, బ్లాక్ నెం.69, వార్డు నెం.29, రమణయ్యపేట, కొత్త ఎస్.నెం.197/4పి, పాత ఎస్.నెం.197/1 లోని డోర్ నెం.69-6-19 దగ్గర 440 చ.గ.లు లేదా 367.89 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలం అందు గల నిర్మాణాలు యావత్తు ఆస్తి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2361/2018, తేది.03.07.2018 ప్రకారం శ్రీ కొక్కిరిమెట్ల లక్ష్మణరావు, తండ్రి : వెంకటరావు మరియు ఇతరుల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ధూళిపూడి రాజేష్, ధూళిపూడి రేణుక, కుడుపూడి నాగమణి, కంఠం సత్యనారాయణ, పెంకె గౌరి మనోహర్ గార్లకు చెందిన స్థలం మరియు రోడ్డు వెడల్పు కొరకు మున్సిపాలిటీకి బహుమతిగా ఇచ్చిన స్థలం, **దక్షిణం:** కోన లోవరాజు గారికి చెందిన స్థలం, **పడమర :** గుత్తుల రమణ గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** గోగినేని స్వరూప రాణి మరియు ఇతరులకు చెందిన స్థలం. **కొలతలు: తూర్పు:** 132'-00" లేదా 40.23 చ.మీ.లు, **దక్షిణం:** 30'-00' లేదా 9.14 చ.మీ.లు, **పడమర:** 132'-00" లేదా 40.23 చ.మీ.లు, **ఉత్తరం :** 30'-00' లేదా 9.14 చ.మీ.లు.,

రిజర్వు ధర : రూ.52,85,000/- **ధరావత్తు : రూ.5,28,500/-** **బిడ్ పెంపుదల : రూ.25,000/-**

ఇ-వేలం తేదీ : 30-03-2026 **సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-03-2026 నుండి 29-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున స